www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 22 జూలై 2022







# అవకాశాల ఉప్పెన

సూర్య చిత్ర
www.suryaa.com



# అవకాశాల ఉప్పెన

కృతి శెట్టికి ప్రస్తుతం ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కృతి శెట్టి కంటే కూడా బేబమ్మ అంటే అందరికీ తెలుస్తుంది. బేబమ్మ మొదటి సినిమాతోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది. ఉప్పెనలా వచ్చి తెలుగు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్ అయిపోయింది. ఆ తర్వాత తనకు వరుసగా అవకాశాలు వచ్చాయి. శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాల్లో నటించింది. తాజాగా ది వారియర్ సినిమాలోనూ నటించింది. ఒక్క టాలీవుడ్ మాత్రమే కాదు.. కోలీవుడ్ లోనూ తను అవకాశాలను చేజిక్కించుకుంటోంది.



ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కృతి శెట్టి మాట్లాడుతూ.. 'ఒక సినిమా చేయాలంటే కొన్ని బౌండరీస్ పెట్టుకున్నా. డైరెక్టర్ చెప్పే కథ నచ్చితే ముఖ్యంగా నేను పెట్టే ఫస్ట్ కండీషన్ క్యాస్ట్యూమ్స్. క్యాస్ట్యూమ్స్ విషయంలో నాకు కంఫర్టా అనిపిస్తేనే వేసుకుంటా. దానికి వాళ్లు ఓకే అంటే అప్పుడు సినిమాకు సైన్ చేస్తా. ఇక బోల్డ్ క్యారెక్టర్స్ ఒప్పుకోలేదు. అలాంటి క్యారెక్టర్స్ నాకు అన్ కంఫర్టబుల్గా అనిపిస్తాయి.' అంటూ చెప్పుకొచ్చింది.

కోలీవుడ్ లోనూ తనకు ఫుల్లు డిమాండ్ ఉంది. స్టార్ హీరోలు కూడా కృతి శెట్టినే తమ సినిమాల్లో హీరోయిన్ గా కావాలని డిమాండ్ చేస్తున్నారట. అంతే కాదు.. తన డేట్స్ దొరికేంత వరకు షూటింగ్ ను పోస్ట్ పోన్ చేసుకునే వాళ్లూ ఉన్నారు. కృతి శెట్టికి ఉన్న క్రేజ్ చూసి కోలీవుడ్ కు చెందిన ఓ స్టార్ హీరో కొడుకు తనకు బంపర్ ఆఫర్ ఇచ్చాడట. తన బర్త్ డే పార్టీకి రమ్మన్నాడట. అంతే కాదు.. తనకు భారీ మొత్తంలో డబ్బులు ఇవ్వడానికి కూడా రెడీ అయ్యాడట. అతడు హీరో కూడా కావడంతో అతడితో గొడవ ఎందుకు అనుకొని.. అతడు హద్దులు దాటుతున్నాడని తెలుసుకొని వెంటనే అతడి ఆఫర్ కు నో చెప్పేసిందట.



: కృతి శెట్టికి బంపర్ ఆఫర్ ఇచ్చిన స్టార్ హీరో కొడుకు

వెంటనే కాల్ కూడా కట్ చేసిందట. ఒక స్టార్ హీరో కొడుకు అయి ఉండి.. అంత క్రేజ్ ఉన్న కుర్ర హీరో అయి కూడా ఇలా ప్రవర్తించడం ఏంటని కృతి అనుకుందట. అయితే.. ఎటువంటి ఆఫర్లకు లొంగకుండా.. తన వ్యక్తిత్వానికి కాపాడుకున్న బేబమ్మను చూసి ప్రస్తుతం అందరూ శెభాష్ అంటున్నారు. ఈ విషయాన్ని ఇటీవల ది వారియర్ సినిమా ప్రమోషన్స్ లో చెప్పుకొచ్చింది ఈ సొట్ట బుగ్గల సుందరి. ఏది ఏమైనా నువ్వు అలాగే ఉండు అమ్మడు. నీ క్యారెక్టరే నీకు బలం. అదే నీకు కెరీర్ ను నిర్దేశిస్తుంది.. అంటూ ఈ విషయం తెలిసిన తర్వాత నెటిజన్లు కూడా తెగ పొగుడుతున్నారు.

ఉప్పెన సినిమాతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచిన చిన్నది.. కృతిశెట్టి. ప్రస్తుతం తను ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి సినిమాలో నటిస్తున్నది. ఓ ఇంటర్వ్యూలో కృతి సూటిగా సుత్తిలేకుండా చెప్పిన సమాధానాలు.

**చాయ్ లేదా కాఫీ?**
గరమ్ చాయ్

**ఎండాకాలం, చలికాలం ఏది ఇష్టం?**
చలికాలం

నేనైతే ఉప్పెన సినిమాకు నో చెబుదామనే అనుకున్నా. కానీ అమ్మా నాన్నలే ప్రోత్సహించారు. కచ్చితంగా స్టారవుతావని, ఈ సినిమా చేయమని అన్నారు. కథ విన్నాక కచ్చితంగా ఈ సినిమా చేయాలనిపించి చేశాను. ఆ సినిమాతో నేను ఊహించని స్థాయిలో పేరు వచ్చింది. ఇప్పటికీ నేను ఎక్కడికి వెళ్లినా బేబమ్మ అని పిలుస్తుంటారు. ఇప్పుడు నేను చాలా సినిమాల్లో నటిస్తుండడంతో అమ్మ తన ప్రొఫెషన్ వదిలిపెట్టి నాతో పాటు ఉండేందుకు హైదరాబాద్కు వచ్చేసింది. నాన్న మాత్రం ముంబయిలోనే ఉంటున్నారు. ఆయన్ని చాలా మిస్ అవుతున్నా అని కృతి వెల్లడించింది.

**ఎరువు లేదా గులాబీ లిప్స్టిక్?**
గులాబీ

**సినిమాలా, సిరీస్లా?**
రెండూ

**విరబోసిన జుట్టు, పోనీటెయిల్?**
పోనీటెయిల్

**కారు లేదా బైక్ ప్రయాణం?**
కారు

**ప్రస్తుతం సెలెబ్రిటీ క్రష్?**
కార్తి

**ఇష్టమైన రంగులు?**
నలుపు, గులాబీ

**హ్యాండ్ బ్యాగ్లో ఎప్పుడూ ఉండే మూడు వస్తువులు?**
లిప్బామ్, పర్సు, ఫోన్

**చివరిసారిగా గూగుల్లో ఏం వెతికారు?**
షోల్డర్ మసాజ్ మెషీన్లు

**ఎక్కువగా భయపెట్టేవి?**
దయ్యాల కథలు

**మీలో మీరు మార్చుకోవాలనుకునేవి?**
ఏమీ లేవు.

**ప్రేమలో నచ్చనిది?**
నిజాయతీ లేకపోవడం

**ఏ దేశం అంటే ఇష్టం?**
భారత్

**చిరాకు తెప్పించే విషయం?**
గౌరవం లేకుండా మాట్లాడటం.



ఉప్పెన సినిమా బేబమ్మ పాత్ర చేయడం ద్వారా కుర్రాళ్ల గుండెల్లో తిష్ట వేసుకని కూర్చుంది కృతి శెట్టి. నిజానికి ఆ చిత్రానికి ముందు ఎంచుకున్న కథానాయిక వేరు. మేఘనా రాజ్ అనే అమ్మాయిని హీరోయిన్గా తీసుకోగా.. ఆమె సినిమా ప్రారంభోత్సవంలో కూడా పాల్గొంది. కానీ తర్వాత ఆమె ఈ చిత్రానికి ఆమె సెట్టవ్వదని భావించి తన స్థానంలో కృతిని తీసుకున్నాడు దర్శకుడు బుచ్చిబాబు సానా. మరి ఈ సినిమాలోకి కృతి శెట్టి ఎలా వచ్చింది.. అసలామె నేపథ్యం ఏంటి.. తన కుటుంబం సంగతేంటి అన్నది ఆసక్తికరం. ఓ ఇంటర్వ్యూలో తన ఫ్యామిలీ గురించి.. ఉప్పెనలో కథానాయికగా ఎంపిక కావడం గురించి.. ఆసక్తికర విషయాలు పంచుకుంది ఈ కన్నడ అమ్మాయి.

మాది కర్ణాటకలోని ఉడుపి. నాన్న ముంబయిలో బిజినెస్ చేయడంతో మేం అక్కడే సెటిల్ అయ్యాం. మా అమ్మ ఫ్యాషన్ డిజైనర్. ఆమె వృత్తి రీత్యా నేను ఆరో క్లాసులో ఉండగా తెలిసిన వాళ్ల సాయంతో యాడ్స్ చేయడం మొదలుపెట్టా. ఇంటర్లో ఓ వర్క్ షాప్లో పాల్గొనడం వల్ల హృతిక్ రోషన్ సినిమా సూపర్ 30లో నటించే అవకాశం వచ్చింది. అందులో స్టూడెంట్గా చిన్న పాత్రలో నటించా. అప్పటికి నాకు సినిమాల్లో నటించాలని, హీరోయిన్ అవ్వాలని ఆలోచనే లేదు. ఐతే నాకు తెలిసిన వ్యక్తి నాకు తెలియకుండానే నా ఫొటోలను దర్శకుడు బుచ్చిబాబుకు పంపాడు. అవి చూసి నచ్చిన బుచ్చిబాబు గారు తన కథకు నేనే సూటవుతానని భావించి మా అమ్మానాన్నల్ని సంప్రదించారు.

నేనైతే ఉప్పెన సినిమాకు నో చెబుదామనే అనుకున్నా. కానీ అమ్మా నాన్నలే ప్రోత్సహించారు. కచ్చితంగా స్టారవుతావని, ఈ సినిమా చేయమని అన్నారు. కథ విన్నాక కచ్చితంగా ఈ సినిమా చేయాలనిపించి చేశాను. ఆ సినిమాతో నేను ఊహించని స్థాయిలో పేరు వచ్చింది. ఇప్పటికీ నేను ఎక్కడికి వెళ్లినా బేబమ్మ అని పిలుస్తుంటారు. ఇప్పుడు నేను చాలా సినిమాల్లో నటిస్తుండడంతో అమ్మ తన ప్రొఫెషన్ వదిలిపెట్టి నాతో పాటు ఉండేందుకు హైదరాబాద్కు వచ్చేసింది. నాన్న మాత్రం ముంబయిలోనే ఉంటున్నారు. ఆయన్ని చాలా మిస్ అవుతున్నా అని కృతి వెల్లడించింది.

# సినీ సాహితీయ సముద్రుడు

తెలుగు తెరకు ఎంతోమంది కవులు .. రచయితలు విభిన్నమైన కథలను అందించారు. తమదైన ప్రత్యేకతను చాటుకుంటూ అశేష ప్రేక్షకులను అలరించారు. కొంతమంది రచయితలు కథలను అందించడంలో .. మరికొంతమంది మాటలు రాయడంలో .. ఇంకొంతమంది పాటలు రాయడంలో తమదైన నేర్పును ప్రదర్శిస్తూ అభినందనలు అందుకున్నారు. చాలా కొంతమంది మాత్రమే ఈ మూడింటిని స్పర్శించే ప్రయత్నం చేశారు. వాళ్లలో కథ .. మాటలు .. పాటలు రాయడంలో సమానమైన ప్రతిభను ఆవిష్కరించిన రచయితగా సముద్రాల రాఘవాచార్య మాత్రమే కనిపిస్తారు.

గుంటూరు జిల్లా పెదపులివర్రు గ్రామంలోని పండిత కుటుంబంలో సముద్రాల జన్మించారు. బాల్యం నుంచి సాహిత్య పరిమళాలను ఆస్వాదిస్తూనే ఆయన పెరిగారు. ఊహతెలిసిన దగ్గర నుంచే నాటకరచనపై ఆయన ఆసక్తిని పెంచుకున్నారు. ఆయన రాసిన నాటకాల ద్వారా కొందరు నటులు పేరు తెచ్చుకోగా, మరికొందరు ఆయనతో ప్రత్యేకంగా నాటకాలు రాయించుకుని వెళ్లి మరీ ప్రదర్శనలు ఇచ్చేవారు. తెలుగు .. సంస్కృాఎత భాషల్లో ఆయనకిగల పట్టు, సాహిత్యంపై ఆయనకి గల అవగాహన కారణంగా ఆయనకి చెన్నైలోని ఒక పత్రిక ఆఫీసులో పనిచేసే అవకాశం వచ్చింది.

ఆ సమయంలోనే ఆయనకి దర్శక నిర్మాత బీఎన్ రెడ్డితో పరిచయమైంది. రచయితగా సముద్రాల సమర్థతను బీఎన్ రెడ్డి గుర్తించారు. కనకతార సినిమాతో తెలుగు తెరకి రచయితగా పరిచయమైన సముద్రాలను, వందేమాతరం సినిమా నుంచి తన ఆస్థాన కథారచయితగా నియమించుకు న్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్లో వచ్చిన భక్తపోతన సముద్రాలవారికి ఎంతో మంచి పేరు తెచ్చి పెట్టింది. త్యాగయ్య .. బాలరాజు .. షావుకారు .. దేవదాసు సినిమాలతో ఆయన మాటల మాగాణిలా .. పాటల తోటమాలిలా మారిపో యారు. అసమానమైన రచనా పటిమకు అద్దమైనిలిచి నీరాజనాలు అందుకున్నారు.

సముద్రాల మంచి పండితుడు.. భాషపై పట్టు .. అక్షరాలపై అధికారం ఉన్న వారు. అయినా ఆయన ఎప్పుడూ కఠినమైన పదాలతో తన పాండిత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేయలేదు. సినిమా అనేది సాధారణమైన ప్రేక్షకులు



ఎక్కువగా ఇష్టపడే వినోద సాధనమనే విషయం ఆయనకి తెలుసు. అందువల్లనే చాలా తేలికైన పదాలతోనే మాటలను .. పాటలను రాశారు.

దేవదాసు సినిమా కోసం ఆయన రాసిన కుడిఎడమైతే పొరపాటు లేదోయ్ .. జగమేమాయ బ్రతుకే మాయ పాటలే అందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. ఆయన అక్షరాల అల్లిక పనితనానికి నిర్వచనంగా ఒప్పుకోవాలి.

సముద్రాలవారి సంభాషణల్లోను .. పాటల్లోను సహజత్వం తొణికిసలాడుతూ ఉంటుంది. సమయం .. సందర్భం .. పాత్రల స్వరూప స్వభావాలను బట్టి ఆయన రాసిన మాటలు .. పాటలు మనసును పెనవేసుకుపోతాయి. అందుకు



నిదర్శనంగా తెనాలి రామకృష్ణ సినిమాలోని ఒక సన్నివేశాన్ని చెప్పుకోవచ్చు. రాజభటులు రామకృాఎష్ణుడిని తలవరకూ నిలువునా పాతరేసినప్పుడు, ఆయన ఆ స్థానంలో గూని చాకలిని ఉంచి తప్పించుకుంటాడు. ఈ సన్నివేశంలో సముద్రాల వారు రాసిన మాటలు, జానపదులకు ఆయన ఎంత దగ్గరగా వెళతారనేది తెలియజేస్తాయి. ఇదే సినిమాలోని చేసేది ఏమిటో చేసేయి సూటిగా వేసేయి పాగా ఈ కోటలో అనే పాట కూడా, సందర్భంలో ఇమిడిపోతూ సందేశాన్ని అందిస్తుంది.

పరిమళించడం పాట లక్షణం అని తెలిసిన సముద్రాల, పదాలపై పన్నీరు చిలకరించారు .. అక్షరాలపై అమృాఎతాన్ని ఒలికించారు. ఎవరి కోసం ఈ



మందహాసం'(నర్తనశాల).. నిలువుమా నిలువుమా నీలవేణి'(అమరశిల్పి జక్కన్న) .. హిమగిరి సొగసులు (పాండవ వనవాసం).. ప్రియురాల సిగ్గేలనే



(శ్రీకృాఎష్ణ పాండవీయం) వంటి పాటలు ఆయన కలం చేసిన విన్యాసానికి సాక్ష్యంగా కనిపిస్తాయి. జననీ శివ కామినీ (నర్తనశాల).. జీవము నీవే కదా (భక్త ప్రహ్లాద) .. శ్రీరాముని చరితమును తెలిపెదమమ్మా (లవకుశ) వంటి భక్తి గీతాలు, ఈనాటికీ గుడిలో గంటల మాదిరిగా గుండె గుమ్మంలో మ్రోగుతూనే ఉన్నాయి. కల్యాణము చూతమురారండి (సీతారామ కల్యాణం)లోని పాట, శ్రీరామ నవమి రోజున వినిపించని రామాలయం ఎక్కడా కనిపించదు.

ఇలా సముద్రాలవారు మూడు దశాబ్దాల పాటు తెలుగు సినిమాకి అపురూపమైన కథలతో అభిషేకం చేశారు. మనసు మైదానంలో పాటల పందిళ్లు వేసి, మాటల తోరణాలు కట్టారు. సాంఘిక .. జానపద .. పౌరాణిక .. చారిత్రక సినిమాలను, తన ప్రతిభాపాటలవాలతో ప్రభావితం చేశారు. మాటలు రాయడమనేది మాట్లాడటమంత తేలిక కాదు. పాటలు రాయడమనేది పాడుకోవడమంత సులువూ కాదు. అయినా కథారచనతో పాటు ఈ రెండు పనులను ఆయన చకచకా చేసేస్తూ ఉండేవారు. అందువల్లనే అంతా మీరే చూసుకోండి అంటూ అప్పట్లో ఆయనకి ప్రాజెక్టులను అప్పగించేవారు. ఇక పౌరాణిక సంబంధమైన కథలు .. పాత్రల విషయంలో ఎవరికి ఎలాంటి సందేహాలు వచ్చినా, తీరిక లేకపోయినా తీర్చే పెద్ద దిక్కు ఆయనే.

ఇలా ఉద్యోగం కోసం చెన్నై వచ్చిన సముద్రాల చిత్రపరిశ్రమలో అడుగుపెట్టి, కథారథంపై మూడు దశాబ్దాల పాటు తిరుగులేని ప్రయాణాన్ని కొనసాగించారు. పెద్ద పెద్ద సంస్థలతో రచయితగా ఒప్పందాలు చేసుకుంటూ, ప్రతిభావంతులలైన దర్శకులతో కలిసి పనిచేశారు. ఆయన తయారు చేసిన కథలు .. సినిమాలుగా అఖండ విజయాలను అందుకున్నాయి. ఆయన రాసిన మాటలకు .. పాటలకు ఆయుష్షు ఎక్కువ. నేటికీ అవి తమ ఉనికిని చాటుతూనే ఉన్నాయి. ఉల్లాసాన్నీ .. ఉత్సాహాన్ని పంచుతూనే ఉన్నాయి. కొన్ని సినిమాలకు దర్శక నిర్మాతగా కూడా వ్యవహరించిన సముద్రాల, తెలుగు సినిమా వైభవానికి తనవంతు కృాషి చేశారు. మాటకు .. పాటకు అంకితమైన ఆ మహర్షి జయంతి నేడు. ఈ సందర్భంగా మనసారా ఓ సారి ఆయనను స్మరించు కుందాం! ఆయన అందించిన మధురమైన మాటలను .. మనోహరమైన పాటలను మనసు గదిలో భద్రంగా దాచుకుందాం!!

# హాలీవుడ్ కాపీ కథలే హిట్ ఫార్ములా

**ఒక బాషలో హిట్ అయిన సినిమాలు ఇతర బాషల్లో రీమేక్ అవడం సహజమే. అయితే అలా చేసిన సినిమాలు చాలా వరకూ మంచి విజయాలు సాధించాయి. అలా హాలీవుడ్ నుచి టాలీవుడ్ కు రీమేక్ అయిన సినిమాల్లో కొన్ని మీకోసం**

### ఖైదీ (1983) ఫర్ట్స బ్లడ్

సుప్రీమ్ స్టార్ చిరంజీవి కరియర్ ను ఒక మలువు తిప్పి, చిరును మెగా స్టార్ గా ఇండస్ట్రీలో టాప్ పొసిషన్ లో నిలిపిన చిత్రం ఖైదీ. ఈ చిత్రం హాలీవుడ్ ఫర్ట్స బ్లడ్ అనే చిత్రానికి అనుగుణంగా రీమేక్ అయ్యింది.

### మర్యాద రామన్న (2010) అవర్ హాస్పిటాలిటి

మగధీర సినిమా సక్సెస్ పై వచ్చిన విమర్శలను సవాల్ చేస్తూహీరో కన్న సినిమాకు కథ, కథనమే బలం అని తన టాలెంట్ ను ఉపయోగించి సునీల్ ను సక్సెస్ఫుల్ హీరోగా మార్చి టాలీవుడ్ జక్కన్న రాజమౌళి తీసిన చిత్రం మర్యాద రామన్న. 2010లో విడుదలయ్యి భారీ హిట్ సాధించిన ఈ సినిమా.అవర్ హాస్పిటాలిటి అనే హాలీవుడ్ చిత్రానికి అనుగుణంగా రీమేక్ అయ్యింది.

### అంతఃపురం (1998) నోట్ విత్ ఔట్ మై డాటర్

అంతర్గత కలహాల నేపథ్యంలో కృూఎష్ణ వంశీ సంధించిన బాణం ఈ అంతఃపురం చిత్రం. 1998లో విడుదలయ్యి క్రిటిక్స్ మన్నలను పొందిన ఈ చిత్రం నోట్ విత్ ఔట్ మై డాటర్ అనే హాలీవుడ్ చిత్రానికి అనుగుణంగా రీమేక్ అయ్యింది.

### అంజలి (1990) సూన్ రైజ్ ద మిరకిల్ కంటిన్యూ

1990లో బేబీ శ్యామిలీతరుణ్ కీలక పాత్రలో మణిరత్నం తీసిన ఈ చిత్రం అప్పట్లో టాప్ హిట్ గా నిలిచి భారీ వసూళ్లు సాధించింది. ఇప్పటికీ ఈ చిత్రం అంటే ఇష్టపడేవారు ఉన్నారు. ఇక ఈ సినిమాసూన్ రైజ్ ద మిరకిల్ కంటిన్యూ అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.




### చంద్ర లేఖ (1998) వైల్ యూ వేర్ స్లీపింగ్

నాగార్జున హీరోగా..రమ్య కృూఎష్ణ ప్రధాన పాత్రలో, కృూఎష్ణ వంశీ తెరకెక్కించిన ఈ చిత్రం. అప్పట్లో అనేక వివాదాలకు కేర్ ఆఫ్ అడ్రెస్ అయ్యింది. అసలు రమ్య స్థానంలో టబూ నటించాల్సి ఉండగా, అప్పట్లో టబూ–నాగ పై వచ్చిన లవ్ రూమర్స్ కారణంగా ఆ పాత్రని రమ్య కృూఎష్ణ నటించినట్లు సమాచారం.
ఇక ఈ సినిమావైల్ యూ వేర్ స్లీపింగ్ అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.



### గజినీ (2005) మెమెంటో

సూర్య హీరోగా 2005లో ప్రముఖ తమిళ దర్శకుడు మురుగుదాస్ చేసిన ఎక్స్పెరిమెంటల్ సినిమా గజినీ. ఔట్స్టాండింగ్ స్క్రీన్ ప్లే తో దర్శకుడు ఈ సినిమాని తెరకెక్కించి సూర్యను తెలుగులో టాప్ హీరోగా నిలిపాడు. ఇక ఈ సినిమామెమెంటో అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.

### హలో బ్రదర్ (1994) ట్విన్ డ్రాగన్స్

అప్పట్లో నాగ్ కరియర్ లో బిగ్గెస్ట్ హిట్ గా, ఇప్పటికీ టాప్ మూవీగా నిలిచిన చిత్రం హలో బ్రదర్. ఈ.వీ.వీ తెరకెక్కించిన ఈ సినిమా నాగ్ కి మంచి పేరు తెచ్చిపెట్టు. భారీ హిట్ కొట్టింది. ఇక ఈ సినిమాట్విన్ డ్రాగన్స్ అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.

### అరుణాచలం (1997) బ్రూస్టర్స్ మిలియన్స్

తమిళ తలైవార్ రజని కాంత్ నటించిన ఈ చిత్రం 1997లో విడుదలయ్యి మంచి హిట్ సాధించింది. తెలుగు తమిళ బాషల్లో భారీ వసూళ్లు సాధించి, అప్పట్లో టాప్ హిట్ గా నిలిచింది. ఇక ఈ సినిమాబ్రూస్టర్స్ మిలియన్స్ అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.




### స్టాలిన్ (2006) పే ఇట్ ఫార్వర్డ్

సహాయం చేసి ఫలితాన్ని ఆశించకుండా మరో ముగ్గురికి సహాయం చెయ్యమనే చిన్న ఆలోచనతో వచ్చిన ఈ సినిమా మెగాస్టార్ సేవ దృూఎక్పదాన్ని టాలీవుడ్ లో మరోసారి తెరపై చూపించింది. ఈ చిత్రాన్ని మురుగుదాస్ తెరకెక్కించాడు. అయితే కమర్షియల్ గా పెద్ద హిట్ కాకపోయినా, క్రిటిక్స్ మన్నాలను పొందింది ఈ చిత్రం. ఇక ఈ సినిమాపే ఇట్ ఫార్వర్డ్ అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.

> నాగార్జున హీరోగా..రమ్య కృూష్ణ ప్రధాన పాత్రలో, కృూఎష్ణ వంశీ తెరకెక్కించిన ఈ చిత్రం. అప్పట్లో అనేక వివాదాలకు కేర్ ఆఫ్ అడ్రెస్ అయ్యింది. అసలు రమ్య స్థానంలో టబూ నటించాల్సి ఉండగా, అప్పట్లో టబూ–నాగ పై వచ్చిన లవ్ రూమర్స్ కారణంగా ఆ పాత్రని రమ్య కృూష్ణ నటించినట్లు సమాచారం. ఇక ఈ సినిమావైల్ యూ వేర్ స్లీపింగ్ అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.

### దూకుడు (2011) గుడ్ బై లెనిన్

ప్రిన్స్ మహేష్ బాబును సరికొత్త కోణంలో పరిచయం చేస్తూట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీను వైట్ల తెరకెక్కించిన ఈ చిత్రం అప్పట్లో ప్రిన్స్ కరియర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచి ప్రిన్స్ కు నంది అవార్డ్ ను సైతం తెచ్చిపెట్టింది. ఇక ఈ సినిమాగుడ్ బై లెనిన్ అనే హాలీవుడ్ సినిమాకు అనుగుణంగా రీమేక్ అయ్యింది.

### హాలీవుడ్ ని కమ్మేస్తున్న ఇండియన్స్

భారతీయ సినిమా ఇండస్ట్రీ లో హీరోలు, హీరోయిన్లు మరియు ఇతర నటీనటులు ఒక పరిశ్రమ నుండి మరొక పరిశ్రమకు వెళ్లి నటించడం మనము చూస్తూనే ఉన్నాము. ఉదాహరణకు టాలీవుడ్ హీరోలు బాలీవుడ్ లో చేస్తున్నారు. అలాగే కోలీవుడ్, మల్లూవుడ్ వారు టాలీవుడ్ లో చేస్తున్నారు. అంతే కాకుండా కొంతమంది నటీనటులు హాలీవుడ్ లోనూ నటించి భారతీయ సినిమాకు మరింత ఖ్యాతిని తెచ్చి పెట్టారు. వారిలో ఇర్ఫాన్ ఖాన్, ఐశ్వర్యారాయ్, అనుపమ ఖేర్, ధనుష్, ఓంపురి, కునాల్ నయ్యర్, అలీ ఫజల్, సభానా అజ్మీ, ప్రియాంక చోప్రా , అనిల్ కపూర్, అమితాబ్ బచ్చన్ లు ఉన్నారు. ఇలా హాలీవుడ్ లోనూ భారతీయ నటీనటుల సంఖ్య ఎక్కువవుతోంది. ప్రస్తుతం ఒక ముగ్గురు బాలీవుడ్ రంగానికి చెందిన వారు హాలీవుడ్ లో సినిమాలను చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. వారెవరో ఒకసారి చూద్దాం.
బాలీవుడ్ యాక్షన్ హీరోగా గుర్తింపు పొందిన హృూఎతిక్ రోషన్ గెర్ష్ ఏజెన్సీ తో ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు జనవరి నెలలోనే జరిగినట్లు తెలుస్తోంది. వీరి సంస్థలోనే పలు సినిమాలలో నటించేందుకు కమిట్మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. హృూఎతిక్ రోషన్ అయితే హాలీవుడ్ సినిమాలకు సరిగ్గా సరిపోతాడని ఎప్పటి నుండో అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇంత కాలానికి ఇది కార్యరూపం దాల్చింది. ఇప్పుడు ఇదే తరహాలో మరో యాక్షన్ హీరో విద్యుత్ జమ్వాల్ హాలీవుడ్ లో సినిమాలను చేసేందుకు కొన్ని సంస్థలతో అగ్రిమెంట్ చేసుకున్నట్లు అధికారిక సమాచారం. అయిత్ వీరిద్దరూ ఒకే సినిమాలో చేస్తే ఆ యాక్షన్ కు హద్దే ఉండదు. ఇక దీపికా పదుకునే కూడా హాలీవుడ్ లో రెజీనా కింగ్, ఒలివియా, కోల్మన్ లతో సినిమా చేయడానికి అంగీకరించింది.

# నో హారర్, నో హ్యూమర్...అంతఃపురం

నటి ఖుష్బూ భర్త సుందర్ సి. కి తమిళనాట దర్శకుడిగా మంచి పేరుంది. అరుణాచలం వంటి వినోదభరిత చిత్రాలతో పాటు, సత్యమే శివం వంటి థాట్ ప్రొవోకింగ్ మూవీస్ కూడా సుందర్ సి తీశాడు. అయితే గత కొంతకాలంగా సరైన విజయాన్ని సాధించని సుందర్ సక్సెస్ ట్రాక్ లోకి ఎక్కాలని అనుకుంటున్న ప్రతిసారీ హారర్ జానర్ ను ఆశ్రయిస్తున్నాడు. అలా 2014లో అరణ్మనై పేరుతో ఓ సినిమా తీశాడు. అది చంద్రకళగా తెలుగులో డబ్ అయ్యింది. ఆ తర్వాత రెండేళ్ళకు అరణ్మనై-2 చేశాడు. అది కళావతిగా తెలుగులో వచ్చింది. ఇప్పుడు మళ్ళీ సక్సెస్ ట్రాక్ ఎక్కడం కోసం అరణ్మనై-3ని తీశాడు. దీపావళి కానుకగా తమిళనాట విడుదలైన ఈ సినిమా డిసెంబర్ 31న తెలుగు వారి ముందుకు అంతఃపురంగా వచ్చింది.



రాజశేఖర్ (సంపత్ రాజ్) ఓ జమిందారు. అతని భార్య ఈశ్వరి (ఆండ్రియా) మరణించిన తర్వాత కూతురు జ్యోతి (రాశిఖన్నా)కి అన్నీ తానై పెంచుతాడు. తమ భవంతిలో ఏదో దెయ్యం ఉందని జ్యోతి చెప్పిన మాటలను విశ్వసించని రాజశేఖర్, ఆమెను బోర్డింగ్ స్కూల్ కు పంపేస్తాడు. తన అక్క సరళ (నళిని), చెల్లి మైనావతి (మైనా నందిని), బావమరిది శివమణి (వివేక్), అక్క కూతురు హేమ (సాక్షి అగర్వాల్), ఆమె భర్త రవి (సుందర్ సి), వాళ్ళ పాపతో కలిసి ఆ అంతఃపురంలోనే నివసిస్తుంటాడు. పద్దెనిమిదేళ్ళ తర్వాత చదువు పూర్తి చేసుకుని జ్యోతి ఇంటికి తిరిగి వచ్చినప్పుడు అసలు కథ మొదలవుతుంది. ఆ భవంతిలోని దెయ్యం జ్యోతిని చంపబోతుంది. లక్కీగా ఆమె ఆ ప్రమాదం నుండి బయటపడుతుంది. అలానే రవి కూతురుని కూడా దెయ్యం భయపెడుతుంది. ఆమెను రవి కాపాడతాడు. భార్యకు తన కూతురు బాధ్యతను అప్పగించి, విదేశాలకు వెళ్ళిపోవాలనుకున్న రవి ఈ ఘటనతో తన నిర్ణయం మార్చుకుంటాడు. భూతవైద్యుల సాయంతో ఈ భవంతిలోని దెయ్యాల పనిపట్టాలని అనుకుంటాడు. ఆ భవంతిలో తిరుగుతున్న ఆత్మలు ఎవరివి? వాటికి అక్కడేం పని? జ్యోతితో పాటు ఆ ఇంటిలోని చిన్నపిల్లను అవి ఎందుకు టార్గెట్ చేస్తున్నాయి? అనేది మిగతా కథ.




దర్శకుడు సుందర్ సి ఇలాంటి హారర్ జోనర్స్ తెరకెక్కించడంలో పండిపోయాడు. అందుకే పెద్దంత కష్టపడకుండా ఈ సినిమాను తీసేశాడు. నిజానికి ఇందులో కష్టమంతా ఇతర టెక్నీషియన్లదే!



పరమ రొటీన్ గా సాగే ఈ కథలో ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలేవీ లేవు. ఈ హారర్ కామెడీ సిని మాలో ప్రేక్షకులను భయపెట్టే సన్నివే శాలు కానీ, కడుపుబ్బ నవ్వించే వినోదం కానీ లేవు. అరణ్మనైలో సంతానంతో కామెడీ చేయించిన సుందర్, ఆ తర్వాత అరణ్మనై -2కు సూరిని రంగంలోకి దించాడు. ఇప్పుడీ మూడో భాగానికి యోగిబాబు, వివేక్ లతో కామెడీ చేయించాడు. వీరితో మనోబాల కూడా చేతులు కలిపాడు కానీ ఎక్కడా వారి హాస్యం పండలేదు. అలానే సినిమా మొత్తం మీద ఒకటి రెండు సీన్స్ మినహా మిగిలినవి ఏవీ ప్రేక్షకులను బెదరగొట్టవు. అయితే సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ, సి. సత్య నేపథ్యం సంగీతం బాగానే ఉన్నాయి. అలానే వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా బాగుంది. సత్య స్వరపరిచిన వాటిలో రోలింగ్ టైటిల్స్ లో వచ్చే టైటిల్ సాంగ్ ఆకట్టుకునేలా ఉంది. భారీ సెట్ లో ఈ కలర్ ఫుల్ సాంగ్ ను పిక్చరైజ్ చేశారు. ప్రీ క్లైమాక్స్ లో వచ్చే పాట, అందులో గాయకులు హరిహరన్, శంకర్ మహదేవన్ కనిపించడం ఈ మూవీకి సంబంధించిన ఓ హైలైట్. సినిమా మొత్తంలోనూ చెప్పుకోదగిన అంశం ఏదైనా ఉందంటే ఇదే!

ఇక నటీనటుల విషయానికి వస్తే ఇందులో ఎవరూ ఏమంత పెద్దగా కష్టపడినట్టు అనిపించదు. పాత్రలన్నీ చాలా ఫ్లాట్ గా సాగిపోతాయి. రాజశేఖర్ గా నెగెటివ్ షేడ్స్ ఉండే పాత్రను సంపత్ రాజ్ చేశాడు. దర్శకనిర్మాత, రచయిత సుందర్ సి. ఇందులో కీలకమైన పాత్ర పోషించాడు. గతంలోనూ సుందర్ కొన్ని సినిమాలలో నటించినా, ఇందులో అతని నటన గొప్పగా ఏం లేదు. జస్ట్ ఓకే. ఇక రాశీఖన్నా తన గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అయితే ఆమె నటనకు ఉన్న స్కోప్ తక్కువ. ఆమె కంటే ఓ రకంగా తల్లిగా నటించిన ఆండ్రియాకే ఎక్కువ ప్రాధాన్యం ఉంది. పైగా సినిమా కథ మొత్తానికీ మూలమైన పాత్ర ఆమెదే. తనకు, తన కూతురుకు జరిగిన అన్యాయానికి ఆమె ఎలా ప్రతీకా రం తీర్చుకుందన్నదే ఇందులోని ప్రధా నాంశం. ఆ రకంగా చూస్తే ఆండ్రియాకు చాలా కాలం తర్వాత మంచి పాత్ర దక్కినట్టే. దాన్ని ఆమె సమర్థవంతంగా పోషించింది. ఇక ఆర్య ఇందులో జ్యోతి ప్రేమికుడిగానే కాకుండా డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ లో కనిపిస్తాడు. అయితే అతని పాత్రకు ప్రథమార్థంలోనూ, క్లయిమాక్స్ లోనూ మాత్రమే చోటు దక్కింది. ఆత్మలను అదుపు చేసే భూతవైద్యుని పాత్రను తెలుగు నటుడు మధు సూదన్ పోషించాడు. కోరిక తీరని వ్యక్తుల ఆత్మలు అశాంతితో రగిలిపోవ డం, తమ చావుకు, తమ వారి చావుకు కారణమైన వ్యక్తులపై పగ తీర్చుకోవడం మామూలే. ఇది కూడా అలా ప్రతీకారేచ్ఛతో రగిలిపోయే కొన్ని ఆత్మలకు సంబంధించిన కథే. అయితే వాటి ఫ్లాష్ బ్యాక్ కాస్తంత ఆసక్తికరంగా ఉంది. రాశిఖన్నా, ఆండ్రియా అభిమానులకు, హారర్ కామెడీ చిత్రాలను ఇష్టపడేవారికి అంతఃపురం కొంతలో కొంత నచ్చే ఆస్కారం ఉంది.

**ప్లస్ పాయింట్స్**

అలరించే కెమెరా, నేపథ్య సంగీతం
ఆకట్టుకునే విఎఫ్ఎక్స్

**మైనెస్ పాయింట్స్**

మెప్పించని నటీనటుల నటన
కొత్తదనం లేని కథ, కథనం
పేలవమైన వినోదం

రేటింగ్ : 2.5 /5

ప్రీ క్లైమాక్స్ లో వచ్చే పాట, అందులో గాయకులు హరిహరన్, శంకర్ మహదేవన్ కనిపించడం ఈ మూవీకి సంబంధించిన ఓ హైలైట్. సినిమా మొత్తంలోనూ చెప్పుకోదగిన అంశం ఏదైనా ఉందంటే ఇదే!
ఇక నటీనటుల విషయానికి వస్తే ఇందులో ఎవరూ ఏమంత పెద్దగా కష్టపడినట్టు అనిపించదు.

సూర్య చిత్ర
www.suryaa.com


# ఎస్కేప్ లైవ్

దర్శకుడు: సిద్దార్థ్ తివారీ
పాత్రలు... సిద్దార్థ్, జావేద్ జాఫేరి, వాలుస్చా డి సౌజా, ప్లాబితా బోర్తకూర్, సుమేధ్ ముద్గల్కర్, రిత్విక్ సాహోర్, రోహిత్ చందేల్, ఆద్యా శర్మ, స్వస్తికా ముఖర్జీ, స్వేత త్రిపాఠి తదితరులు
వెబ్ సిరీస్ రివ్యూ: ఎస్కేప్ లైవ్
మొత్తం ఎపిసోడ్లు: 9 (7 మాత్రమే స్ట్రీమింగ్లో ఉన్నాయి. మే 27 ఫైనల్ ఎపిసోడ్స్ ప్రసారం)
రేటింగ్: 3/5
నటీనటులు: సిద్దార్థ్, జావేద్ జాఫేరి, వాలుస్చా డి సౌజా, ప్లాబితా బోర్తకూర్, సుమేధ్ ముద్గల్కర్, రిత్విక్ సాహోర్, రోహిత్ చందేల్, ఆద్యా శర్మ, స్వస్తికా ముఖర్జీ, స్వేత త్రిపాఠి తదితరులు
దర్శకత్వం: సిద్దార్థ్ తివారీ
ఓటీటీ: డిస్నీ ప్లస్ హాట్స్టార్
స్ట్రీమింగ్ డేట్: మే 20 మే 27 (2 ఎపిసోడ్స్)

**సిద్ధార్థ్ నటన గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇటీవల సినిమాలు కాస్త తగ్గినా.. వెబ్ సీరిస్తో తన టాలెంట్ను చూపించుకొనేందుకు మరో అవకాశం వచ్చింది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్లో విడుదలైన ఎస్కేప్ లైవ్ వెబ్ సీరిస్తో సిద్ధార్థ్ ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు. ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సబ్జెక్ట్తో వచ్చిన ఈ వెబ్ సీరిస్.. ఇప్పుడున్న పరిస్థితులకు చాలా దగ్గరగా ఉన్నాయి. మొన్నటి వరకు టిక్ టాక్, డబ్ స్మాష్ అంటూ టైంపాస్ చేసిన యువత.. ఇప్పుడు షార్ట్స్, రీల్స్, చింగారీ, టాకా టక్ అంటూ రకరకాల వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. వీటి ద్వారా కొందరు తమ టాలెంట్ను ప్రదర్శిస్తుంటే..**

మరికొందరు ఏదో ఒకటి చేసి వైరల్ కావాలనే తాపత్రయంతో దారుణమైన వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. వైరల్ అయ్యేందుకు ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటున్నారు. అలాంటి పాత్రలన్నింటినీ బ్యాలెన్స్ చేస్తూ తెరకెక్కించిన వెబ్ సీరిసే ఈ ఎస్కేప్ లైవ్. మన చుట్టుపక్కల ఉండే జీవితాలనే కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నాన్ని ఈ సీరిస్లో చూపించారు.

కథ: బెంగళూరుకు చెందిన సాఫ్ట్ ఇంజినీర్ కృష్ణ(సిద్ధార్థ్)కు తండ్రి లేకపోవడంతో తల్లి, చెల్లి బాధ్యతలను చూసుకోవల్సి వస్తుంది. దీంతో తన అర్హతకు తగిన ఉద్యోగం లభించకపోవడంతో ఎస్కేప్ లైవ్ అనే షార్ట్ వీడియో యాప్లో మానిటర్గా చేరుతాడు. కృష్ణ సాంప్రదాయాలకు విలువ ఇచ్చే యువకుడు. అయితే, ఎస్కేప్ లైవ్లో వచ్చే అశ్లీల వీడియోలను బ్యాన్ చేయాలని చూస్తాడు. ఈ సందర్భంగా ఫేటిష్ గర్ల్ అనే యువతి పరిధి దాటుతుందనే కారణంతో ఆమె వీడియోను బ్యాన్ చేస్తాడు. అతడి బాస్(వాలుస్చా డి సౌజా) ఆదేశాల మేరకు అలాంటి వీడియోలపై చర్యలు తీసుకోలేడు. అంతర్లీనంగా మదనపడుతూ.. ఎలాగైనా ఆ యాప్లో అశ్లీలతకు అవకాశం లేకుండా చేయాలని అనుకుంటాడు. ఇందుకు అతడు ఏం చేశాడనేది బుల్లితెరపైనే చూడాలి. అయితే, ఇందులో కేవలం కృష్ణ పాత్ర ఒక భాగం మాత్రమే. కృష్ణతోపాటు మరో ఐదు పాత్రల కథలు సమాంతరంగా సాగుతాయి. ఆ కథలన్నీ ఎస్కేప్ యాప్పైనే ఆధారపడి ఉంటాయి. ఈ యాప్లో ఎన్ని డైమండ్ ఎమోజీలు వస్తే.. వారు అంత పాపులర్ అవుతారు. అందుకు హీనా(ప్లబితా బొర్దాకర్) అనే వెయిట్రెస్ ఖాళీ సమయంలో ఫేటిష్ గర్ల్గా తన అందాలను యాప్లో ప్రదర్శిస్తుంది. డార్క్(సుమేధ్ ముద్గాల్కర్) అనే సైకో యువకుడు ప్రాంక్ వీడియోలతో బాగా పాపులారిటీ సంపాదిస్తాడు. టీవీలో డ్యాన్స్ కాంపిటీషన్లో పాల్గొని పాపులర్ అవ్వాలని కలలగనే తల్లి తన కూతురు రాణి(ఆద్యా శర్మ)ని తన తమ్ముడికి అప్పగిస్తుంది. దీంతో అతడు డ్యాన్స్ రాణిగా ఆమెకు ఎస్కేప్ యాప్లో పాపులారిటీ వచ్చేలా చేస్తాడు. ఆమె యువతిలా కనిపించేందుకు తల్లిదండ్రులకు తెలియకుండా హార్మోన్ ఇంజక్షన్లు కూడా చేయిస్తాడు. ఓ సూపర్ మార్కెట్లో పనిచేసే యువకుడు(రిత్విక్ షోరే) డార్క్కి అభిమాని. అతడిలా పాపులర్ అయ్యేందుకు ఆమ్చా స్పైడర్ పేరుతో ఒళ్లుగగుర్పాటు కలిగించే వీడియోలను చేస్తూ అభిమానులను సంపాదించుకొనే ప్రయత్నం చేస్తాడు. బ్యాంక్ ఉద్యోగం చేసే రాజ్ కుమార్(రోహిత్ చందేల్)కు సీక్రెట్గా మరో జీవితాన్ని గడువుతాడు. అతడిలోని టాలెంట్ చూపించేందుకు మీనా పేరుతో అమ్మాయి వేషంలో వీడియోలు చేస్తుంటాడు. ఇతడికి సాయం చేసే యువతి పాత్రలో స్వేత త్రిపాఠి కనిపించింది. ఎస్కేప్ లైవ్ యాప్.. ఎక్కువ డైమండ్స్ సాధించేవారికి రూ.3 కోట్లు బహుమతిగా ఇస్తామని ప్రకటిస్తుంది. అప్పటి నుంచి వీరి జీవితాలు అనూహ్యమైన మలుపులు తిరుగుతాయి. ఆ రూ.3 కోట్లు సాధించేందుకు వారు ఎంతకు తెగిస్తారు? ఎలాంటి పనులు చేస్తారు? కృష్ణ ఎలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటాడు? గెలువు అంచుల వరకు చేరిన వారికి ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి? చివరికి గెలిచేది ఎవరు? అనేది మిగతా కథ.






విశ్లేషణ: దర్శకుడు సిద్దార్థ్ తివారీ ఈ సబ్జెట్ను ఎంచుకోవడం సాహసమే. అయితే, దాన్ని ప్రేక్షకులను మెప్పించగలిగేలా తీయడం మరో సవాల్. అయితే, ఈ విషయంలో తివారీ కొంతవరకు విజయం సాధించడనే చెప్పుకోవాలి.



కానీ, కథలో వేగం కరువైంది. కొన్ని బాగా సాగదీసినట్లు అనిపిస్తుంది. దీంతో ఈ సీరిస్ను చూసేందుకు ఎంతో ఓపిక తెచ్చుకోవాలి. 5 ప్రధాన పాత్రలను ఒకదాని తర్వాత ఒకటి చూపించాల్సి రావడం వల్ల మనకు లాగ్ అనిపిస్తుంది. అయితే, ఇలాంటి కథల్లో అలాంటి తడబాట్లు సాధారణమే. అలాగే, సిద్దార్థ్ క్యారెక్టర్ను మరింత బాగా మలుచుకోవల్సింది అనిపి స్తుంది. అమాయకమైన చెల్లి ఎవరితోనే మాట్లాడుతుందనే కారణంతో.. ఆ వ్యక్తిని సిద్ధార్థ్ అరెస్టు చేయించడం, ఆమెను కొట్టడం వంటి సీన్స్ జీర్ణించుకోవడం కష్టమే. విలువలకు అంత ప్రాధాన్యమిచ్చే సిద్దార్థ్ ఫేటిష్ గర్ల్ విషయంలో మాత్రం తన క్యారెక్టర్ మార్చుకుంటున్నట్లుగా అనిపిస్తుంది. అయితే, ఎస్కేప్ లైవ్ మొత్తం 9 ఎపిసోడ్స్. వీటిలో ఏడు ఎపిసోడ్ మాత్రమే ప్రస్తుతం స్ట్రీమింగ్లో ఉన్నాయి. మే 27 నుంచి క్లైమాక్స్ ఎపిసోడ్స్ స్ట్రీమ్ కానున్నాయి. రూ.3 కోట్లు ఎవరు గెలుచుకుంటారనేది ఆ ఎపిసోడ్స్లోనే రివీల్ అవుతుంది. ఇందులో డ్యాన్సింగ్ రాణిగా నటించిన 11 ఏళ్ల చిన్నారి పెద్ద పిల్లగా మారేం దుకు గ్రోత్ ఇంజెక్షన్లు చేయించుకుంటుంది. ఆమె డ్యాన్స్ సన్నివేశాలను చూడటం కాస్త ఇబ్బందికరంగా అనిపిస్తాయి. ఫేటిష్గర్ల్, తన బాస్(స్వస్తికా ముఖర్జీ) మధ్య వచ్చే శృంగార సన్నివేశాలు పంటి కింద రాయిలా తగులుతాయి. ఇవన్నీ పక్కన బెడితే.. దర్శకుడు బయట ప్రపంచంలో జరుగుతున్న వాస్తవ ఘటనలను బుల్లితెరపై కళ్లకు కట్టినట్లు చూపించ డాన్ని మెచ్చుకోవచ్చు. అయితే, దీనిపై మరింత లోతుగా అన్వేషిస్తే సోషల్ మీడియాకు సంబంధించి ఇంకా మంచి సబ్జెక్టు దొరికేవేమో. ఇక నటన విషయానికి వస్తే సిద్దార్థ్ కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏ పాత్ర ఇచ్చినా న్యాయం చేస్తాడు. రాజ్కుమార్/మీనా కుమారి పాత్రల్లో రోహిత్ చందేల్ జీవించాడనే చెప్పాలి. అలాగే చిన్నారి ఆద్యా శర్మ పాత్రలో లీనమైపోయింది. చిన్న వయస్సులో పెద్ద తరహా పాత్ర చేయడమంటే మాటలు కాదు. కానీ, ఆద్యాను చూస్తే మీరు తప్పకుండా ఆశ్చర్యపోతారు. డార్క్గా సుమేద్ భయపెడతాడు. మిగతా పాత్రలు కూడా మిమ్మల్ని మెప్పిస్తాయి. కానీ, ముందుగా చెప్పుకున్నట్లు ఈ సీరిస్ను చూడాలంటే మీకు ఓపిక ప్లస్ టైమ్ కూడా ఉండాలి.






ద్రౌపది



కార్తికేయ-2



నాగచైతన్య



శాసనసభ



దిల్‌రాజు




దర్జా



కేటీఆర్




పరంపర-2



మాటరాని మౌనం



భూమిక కచావ్లా

ఫొటోలు: హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



అమైరాదస్తూర్